మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను

తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

పదవ తరగతి పరీక్ష సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

మిడ్జిల్, మార్చి 26 ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహణ తీరును బుధవారము జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానము -మిగతా4లో..

ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేటటౌన్, మార్చి 26 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎస్ సి కి సంబంధించి మూడు సెంటర్లలో 600 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ ఐదు సెంటర్లలో 990 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. అధికారులు అందరూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్ మాట్లాడుతూ పరీక్షలలో సెంటర్లదగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమములో లైన్ డిపార్ట్మెంట్ జిల్లాఅధికారులు, డిఎస్‌పి నల్లపులింగయ్య, జిల్లా విద్యాశాఖ టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డిఎంహెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి, డిఐఓ సుదర్శన్ రావు, పోస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్ ,డిపిఓ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

యాసంగి పంటనష్టం ఎకరాకు

రూ.50వేలు చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్
- రైతుబంధు అందక,రుణమాఫీ రాక రైతులు పడుతున్న గోస పట్టని కాంగ్రెసని ఆరోపణ

4

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

జోగులాంబ ఆలయాల హుండీ లెక్కింపు

రూ.72,95,339 ఆదాయం, పలు విదేశీ డాలర్లు

ఆలయ హుండీ లెక్కింపు దృశ్యం

అలంపూర్, మార్చి 26 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం లో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. 106 రోజులకు సంబంధించి అమ్మవారి హుండీ ద్వారా రూ. 60,76,562, స్వామివారి హుండీ ద్వారా రూ.11,79 8,88,అన్నదాన సత్రం హుండీ ద్వారా 38,889 ఆదాయం దేవాలయానికి సమకూరింది. మొత్తంగా రూ.72,95,339 ఆదాయం వచ్చింది.అలాగే స్వామి అమ్మవార్ల హుండీ ద్వారా యుఎస్ విదేశీడాలర్లు 14 , సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమన్1, మలేషియా రింగ్ గిట్ 7,మిశ్రమ బంగారం 50గ్రాములు,మిశ్రమ,వెండి 222గ్రాములు వచ్చింది.ఈహుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవదాయ శాఖ సహా కమిషనర్ మదనేశ్వర్ రెడ్డి, ఆలయ ఈవో పురేందర్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, సిబ్బంది, గద్వాల, వనపర్తి, కొత్తకోట, కర్నూలుకు వివిధ సేవా సంస్థల వారు పాల్గొన్నారు.

కొనసాగుతున్న

మట్టి తవ్వకాలు

- నిరంతరాయంగా ఊట నీరు పంపింగ్
- 5 పంపింగ్ స్టేషన్‌ల ద్వారా నిమిషానికి 3600 లీటర్ నీటిని కృష్ణా నదిలోకి
- సమీక్షిస్తున్న కలెక్టర్ సంతోష్



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త: బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,(ఐఎఎస్) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, 4 ఎస్కేవేటర్ లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని టన్నెల్ లోపల 2.5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 150 హెచ్‌పి సామర్థం గల 5 పంపింగ్ స్టేషన్‌ల ద్వారా నిమిషానికి 3600 లీటర్ నీటిని కృష్ణా నదిలోకి పంపుతున్నట్లు తెలియజేశారు. ఉన్నత స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో వుంటూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు 24 గంటలపాటు నిరంతరం సహాయక బృందాలు శ్రమిస్తున్నయని, మట్టి తవ్వకాల అనంతరం లోకో ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారి వికాస్ సింగ్ ,ఎన్‌డిఆర్‌ఎఫ్, అధికారులు డా. హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ భైద్య, నాగర్ కర్నూల్ ఆర్డిఓ సురేష్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ సిబ్బంది

యథేచ్ఛగా మట్టి రవాణా

చోద్యం చూస్తున్న అధికారులు

జూరాల ప్రధాన ఎడమ కాలువ నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు

ఆత్మకూరు, మార్చి 26 ప్రభాతవార్త : మున్సిపాలిటీ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ సమీపంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ నుండి ప్రతినిత్యం అక్రమంగా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్న పోలీసులు చోద్యం చూస్తున్నారు అని పలువురు విమర్శల వర్షం గుప్పిస్తున్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ నుండి ప్రధానంగా ఆత్మకూర్, ఖానాపూర్ మూలమల్ల తదితర గ్రామాలకు ప్రతినిత్యం పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తూ అక్రమార్కులు ప్రభుత్వ ధనాన్ని యథేచ్ఛగా దోచుకుంటున్న అటు రెవెన్యూ అధికారులు కానీ ఇటు పోలీసులు గాని కనీస చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. విచిత్రమైన విషయమేమిటంటే జూరాల ప్రధాన ప్రాజెక్టు ఎడమ కాలువ నుండి మట్టిని తరలించడం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ముందు నుంచే ట్రాక్టర్లను యజమానులు యథేచ్ఛగా మట్టిని తరలించేందుకు రవాణా కొనసాగించడం పట్ల పలువురు పట్టణ ప్రజలు విశేషంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే జూరాల ప్రధాన ఎడమ కాలువ నుండి గడచిన 15 రోజులుగా ప్రతినిత్యం మట్టిని తరలిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ధనానికి పెద్ద ఎత్తున గండిపడుతున్న విషయాన్ని అధికారులు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో పలుమార్లు అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేయాలంటూ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని పట్టణానికి చెందిన పలువురు ట్రాక్టర్ యజమానులు ప్రభాతవార్తతో వాపోయారు. ప్రతినిత్యం మట్టిని తరలిస్తున్న పోలీసులు చూసి చూడనట్లుగా వివరించడం పట్ల ప్రతినెల మామూలు ముట్ట చెబుతున్నారని విషయం స్పష్టమవుతుందని ఇతర ట్రాక్టర్లు యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కానీ పోలీసులు గాని అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల పై ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసి ప్రభుత్వ ధనాన్ని కాపాడాల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు

నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

గద్వాల, మార్చి 26 ప్రభాతవార్త : ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రామాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గద్వాల నియోజకవర్గం కె.టి.దొడ్డి మండలం కొండాపురం, వెంకటాపురం, ఉమీత్యాల గ్రామాలకు ర్యాలెంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక ఎండిన వరి పొలాలను గద్వాల బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి, రైతులతో మాట్లాడి, జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్‌యూ.ఈ.రహిముద్దీన్‌తో చారవాణి ద్వారా మాట్లాడారు. అనంతరం,జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువ పంటలు ఎండిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదనన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలు ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే అట్టర్ ప్లాఫ్ అయ్యాన్నారు. ఏ గ్రామంలో చూసినా భరోసా, రుణమాఫీ -మిగతా4లో..

ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, హన్మంత్ నాయుడు

ఐపీఎల్ బెట్టింగులపై

ప్రత్యేక నిఘా..

- ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులను నిర్వహించాలి
- పట్టణాలలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను,మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి
- జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

వనపర్తి క్రైమ్,మార్చి26 ప్రభాతవార్త : శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్కపోలీసు ప్రధానలక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు,సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న(అండర్ ఇన్వెస్టిగేషన్) కేసుల లో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. బెట్టింగ్,లోన్‌యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని,బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవ్యాలు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషిచేయాలని తెలిపారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్‌ని ధరించి ఉండాలని తెలిపారు.సిబ్బంది అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు.డయల్ 100ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో ఉండేవిధంగా చూసుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్య పరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు,తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్నసమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్‌పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం,గంజాయి,మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

గాంధీ ఆశయాలు, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా పాలించడం లేదు
- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై ప్రజలకు అవగాహన
- కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్.. ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల

ఇటిక్యాల, మార్చి 26 ప్రభాతవార్త : 70 ఏళ్ల భారతదేశ స్వాతంత్రం ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ పరిరక్షిస్తూ వచ్చిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వం పాలించడం లేదని జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ఆలోచనలు అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని సాగర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధిష్టానం పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అనే కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తూ వచ్చిందని అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పూర్తిగా తీసుకొని ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ పార్టీ నడుచుకుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా పాలిస్తుందని అలాగే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. అంతేకాక మనువాద రాజకీయాలను ప్రోత్సహిస్తుందని బిజెపి ప్రభుత్వంలో దేశంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యం రాజ్యాంగం వంటి విలువలు ఏమీ లేవని అందుకు ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రకారం హక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అలాగే రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ ఏఐసిసి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఏడాది పాటు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు బిజెపి ప్రభుత్వానికి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని ప్రజలు వారికి ఎన్నికల్లో తగినన్ని సీట్లు ఇవ్వలేదని భారతదేశంలో అన్ని వర్గాల నివసిస్తూ ఎన్నో భాషలు మాట్లాడుకుంటున్నామని బిజెపి ప్రభుత్వం మనువాదం మతతత్వ భావజాలంతో పోతుందని ఇప్పటికే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను ప్రతి ఒక్కరం రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఇప్పటికే ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో నిర్వహించినట్లు జిల్లా స్థాయిలో కూడా నేడు నిర్వహిస్తుండగా ఈ వారంలో మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో రిలే పాదయాత్రల ద్వారా రోజుకు ఉదయం సాయంత్రం నాలుగు గ్రామాలలోకి వెళ్లి అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణ. మహాత్మా గాంధీ ఆలోచనలు ఆశయాలను అలాగే బిజెపి చేస్తున్న మనువాద రాజకీయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న జై బాపు, జై భీమ్, జై సంహిదాన్ అని నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని గద్దర్ ఆశయాలకు అనుగుణంగా తాను రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యాంగాన్ని పరిరక్షించకుండా సొంత ఎజెండాతో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే -మిగతా4లో..

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

మహబూబ్‌నగర్, మార్చి 26 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అవగాహన పోస్టర్ విడుదల చేశారు. మాదకద్రవ్యాలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై చూపించే ప్రభావంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, కుటుంబాల్లో విచ్ఛిన్నం, ఆర్థిక నష్టం, నేరాల పెరుగుదల, విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి అనేక సమస్యలు ఏర్పడతాయని వివరించారు. కార్యక్రమంలో పోలీసులు, వైద్యులు, విద్యార్థులు, ఇతర అధికారులు కలిసి "మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేస్తాం" అనే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వెల్ఫేర్ అధికారి జరీన, అదనపు ఎస్పీ రాములు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ సంపత్ కుమార్, డీఎస్పీ వెంకేశ్వర్లు, డిజిఎన్ఎబి డీఎస్పీ బుచ్చయ్య, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, వైద్య కళాశాల డైరెక్టర్/ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, కిరణ్మయి, మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్ కార్యక్రమంతో దిగివచ్చిన ప్రభుత్వం

మహబూబ్‌నగర్,మార్చి 26 ప్రభాతవార్త: తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్రవ్యాప్తంగా సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడంతో ప్రభుత్వం దిగివచ్చి గ్రామ పంచాయతీ వర్కర్లకు బకాయి జీతాలకు రూ.149 కోట్లు విడుదల చేసిందని గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం.వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కన్నారు. మే నుండి గ్రీన్ ఛానల్ ద్వారా మిగతా ఉద్యోగులకు ఇస్తున్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం డైరెక్ట్‌గా కార్మికుల వేతనాలు వారి అకౌంట్లో వేస్తారని,అలాగే కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాని ఎడల ఏప్రిల్ 19వ తేదీ నుండి సమ్మెకు కూడా కార్మిక వర్గం సిద్ధమవుతుందని తెలిపారు. మల్టీపర్పస్ విధానం రద్దు కోసం, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ. 18 వేల వేతనం అమలు కోసం, ప్రమాద బీమా రూ. 10 లక్షలు, మట్టి ఖర్చులు రూ. 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, పెర్మనెంట్ కోసం సంఘాలకతీతంగా కార్మికులు పోరాటాలు చేయాలని, ఏప్రిల్ 19 లోపల ప్రభుత్వమిచ్చిన హామీలు అమలు కానిచో సమ్మెలోకి వెళ్ళనున్నారని తెలిపారు.

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

పియు ఇంచార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్ రెడ్డి

మాట్లాడుతున్న డా. మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 26 ప్రభాతవార్త: మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు స్కిల్ డెవలప్ చేసుకోవాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఇన్చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి యువతకు సూచించారు. పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీలో సెమినార్ హాల్‌లో లారస్ ల్యాబ్ వాళ్ళు ప్లేసెమెంట్ సెల్ ఆధ్వర్యంలో కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఇంచార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమగు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. ప్లేసెమెంట్ అధికారి డా.అర్జున్ కుమార్ మాట్లాడుతూ 80మంది క్యాంపస్ ప్లేసెమెంట్‌కు హాజరయ్యారని,రాతపరీక్ష,మౌఖిక పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల సెలక్షన్‌లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో లారస్ ల్యాబ్ ప్రతినిధులు, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగధిపతి డా .రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం

ఆత్మకూరు, మార్చి 26 ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముద్దాయి శెట్టి వారసులు నరేష్ తదితరులు మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. బుధవారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆలయ నిర్మాణ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డికి ముద్దయ్య శెట్టి వారసులు గుడి నిర్మాణం కోసం తాము కేటాయించినటువంటి నిధ్రలో భాగంగా మొదటి విడతగా మూడు లక్షల రూపాయలు అందజేస్తున్నామని తద్వారా విడతల వారీగా మరిన్ని నిధులను సమకూర్చినట్లుగా వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి దేవాలయ నిర్మాణానికి ఆత్మకూరు మండలం నుంచి కాకుండా ఇతర గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి విరాళాలు అందించి గుడి నిర్మాణం పూర్తి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

కూలీలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

కూలీలతో మాట్లాడుతున్న కార్మిక సంఘం నాయకులు

అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త : ఉపాధి హామీ కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి నాయకులు వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలంలో ఉపాధి హామీ పని కూలీలకు పనిచేసే ప్రదేశంలో మంచినీరు లేక కూలీలు ప్రైవేటు బోర్ల దగ్గరికి వెళ్లి దాహం తీర్చుకుంటున్నారని వెంటనే అధికారులు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో భూమిలేని జాబు కార్డు ఉన్న కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకంలో కొలతల పద్ధతి రద్దుచేసి రోజుకూలి 600 అలాగే ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని పెండింగ్ లో ఉన్న కూలీలు ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పనిముట్లు ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, మోహన్, మొగిలి, రాజన్న, చిట్టెమ్మ, సత్యమ్మ, రాము, దేవన్న, వడ్డే సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని

ముడుపులు చెల్లించుకున్న పార్టీ శ్రేణులు

ఉప్పునుంతల, మార్చి 26 ప్రభాతవార్త : అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి ప్రజా జీవితంలో పాలుపంచుకోవాలని ఆకాంక్షిస్తూ బుధవారం ఎస్సీ సెల్ నాయకులు పాతుకుల రామచంద్రయ్య ఆధ్వర్యంలో బల్మూర్ మండలం జినుకుంట కనకాల మైసమ్మ వద్ద ముడుపులు చెల్లించారు. తమ ఎమ్మెల్యే త్వరగా కోలుకొని ప్రజా సేవలో పాలుపంచుకోవాలని, తమ గ్రామాలలో అభివృద్ధి లక్ష్యంగా పాటుపడుతున్న ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ప్రజా సేవలోకి రావాలని కోరుతూ కనకాల మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త యశోద, ఫంక్షన్ హాల్ ప్రొ॥ డా. కొత్త చిన్నజంగిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పాతుకుల రామచంద్రయ్య,చింతగాళ్ళ శ్రీను వాసులు, జిల్లా నాయకులు వెల్టూరు రేనయ్య, కొత్త అచ్యుతారెడ్డి, గోచారం శ్రీను, మేడమోని భాస్కర్, సాలయ్య, పాతుకుల బలరాం తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన దుష్యంత్ రెడ్డి

అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న జనంపల్లి దుష్యంత్‌రెడ్డి

నవాబుపేట,26 మార్చి ప్రభాతవార్త : ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో అండర్ డ్రైనేజీ పనులను కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ప్రారంభించారు. మండల కేంద్రంలోని లింగంపల్లి గ్రామంలో ఎస్సీ సబ్‌ప్లాన్ రూ.5 లక్షల నిధులతో అండర్ డ్రైనేజ్ కాల్వలను నవాబుపేట మండలం కార్యకర్తల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అనధికాలంలోనే మండలంలోని గ్రామాలలో సిసి రోడ్లు, బిటి రోడ్లు అండర్ డ్రైనేజీ కాలువలను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో పల్లెలు మారుమూల గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య మండల నాయకులు మాజీ ఎంపిటిసి నరసింహులు, మాజీ యువజన అధ్యక్షులు బోవల్ల రాజశేఖర్, మాజీ ఎంపిటిసి అంబదాస్, కాంగ్రెస్ నాయకులు మాధవులు మచ్చేందర్ భీమయ్య, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేష్ శివకుమార్ లింగంపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయండి

శాసన మండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

శాసనమండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

అలంపూర్, మార్చి 26 ప్రభాతవార్త : గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీని వాటి అనుమతులను రద్దు చేయాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ మేరకు బుధవారం శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ అలంపూర్ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఇక్కడి ప్రజలు అత్యధికంగా వ్యవసారంగంపైనే ఆధారపడి జీవిస్తారని ఇథనాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే వాటి నుండి వెలువడే విషవాయువుల వల్ల ఈ ప్రాంత పంట పొలాలు గాని ,ప్రజల ఆరోగ్యాలు గానీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని సభాపతి ద్వారా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకి విన్నవించారు. ఇథనాల్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని గత మూడు నెలల నుంచి రాజోలి మండలంలోని 11 గ్రామాల చెందిన ప్రజలు ప్రతిరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారన్న సంగతిని గుర్తు చేశారు. ఈ ప్రాంత రైతాంగాన్ని ప్రజలను దృష్టిలో ఉంచుకొని అట్టి కంపెనీ అనుమతులను రద్దు చేయాలని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కోరారు.

పన్ను భారం తగ్గించాలి...

అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న అలంపూర్,అయిజ,వడ్డేపల్లి వంటి చిన్న మున్సిపాలిటీలని గద్వాల్ లాంటి పెద్ద మున్సిపాలిటీ తరహాలోనే పన్నులు వేస్తే ఇక్కడి సామాన్య ప్రజలు పన్ను కట్టేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని తగ్గించే విధంగా చొరవ తీసుకోవాలని తీసుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సభాపతి ద్వారా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అదేవిధంగా మునిసిపాలిటీ చైర్మన్ ల కాల పరిమితి ముగించిన కూడా నేటి వరకు చేసిన పనులకు బిల్లు రాలేదని వారిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే డీలిమిటేషన్ చేపట్టాలి

బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్

మాట్లాడుతున్న కృష్ణ యాదవ్

జడ్చర్ల, మార్చి 26 ప్రభాతవార్త: చట్ట సభలలో రిజర్వేషన్‌ల సాధనకై ఉద్యమకారులు మేధావులు, విద్యావంతులు శతాబ్దాలుగా పోరాడుతున్నా కేంద్రంలో ఏ రాజకీయపార్టీ అధికారంలో ఉన్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజలకు, చట్ట సభలతో పాటు, విద్యా ఉద్యోగాలలో, రిజర్వేషన్లు లేకపోవడం సామాజిక న్యాయస్ఫూర్తికి గొడ్డలి పెట్టని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగా, సంపద సృష్టించే మర మనుషులుగా చూస్తున్నారు తప్ప, మనుషులుగా గుర్తించడం లేదని వచ్చే పార్లమెంటు ఎన్నికల నాటికి పార్లమెంట్ స్థానాలను పెంచడానికి సిద్ధమవుతున్న మోడీ ప్రభుత్వం, త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణనలో బీసీ కులాల గణన చేపట్టి చట్టసభలలో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, బిల్లు ఆమోదించి జనాభా దామాషా నిష్పతి న, చట్టసభలతో పాటు, విద్యా, ఉద్యోగ ఆర్థిక,పారిశ్రామిక, సాంస్కృతిక, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే దేశంలో పార్లమెంటు స్థానాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీ స్థానాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, పట్టణ అధ్యక్షులు శివరాములు, కట్ట మురళి, ధర్మసమాజ్ పార్టీ నాయకులు రంగయ్య మహారాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి, వెంకటేష్, మండల కార్యదర్శి సురభి రఘు, శివశంకర్, చాపల శ్రీనివాసులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్

ఉపాధి హామీ పనులను పరిశీలన చేస్తున్న అదనపు కలెక్టర్

గద్వాల,మార్చి 26 ప్రభాతవార్త: ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామంలోని ఉపాధిహామీ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టినకార్యకలాపాలను పరిశీలించి,పనుల పురోగతిపై కీలక సూచనలు అందించారు. అనంతరం గ్రామంలోని కోళ్ల షెడ్, పశువుల షెడ్, పరిశీలించి, నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కోళ్ల షెడ్, పశువుల షెడ్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలుకలిగించే విధంగా రూపొందించాలనీ, రైతులకు, కూలీలకు దీని ద్వారా మరింత ఆదాయం పెరుగుతుందని తెలిపారు. తదుపరి గోనుపాడు గ్రామాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన ల్యాండ్ డెవలప్మెంట్ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి పనిపద్ధతులు, వేతన చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. పనులు లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేయాలని, మస్టర్ జనరేషన్ కచ్చితంగా పాటించాలని ఏపీఓ కు ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డును పరిశీలించి, తడి పొడి చెత్త వ్యర్థాలను వేర్వేరుగా విభజించి శాస్త్రీయంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం: పట్టణ అధ్యక్షుడు రవికుమార్

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మక్తల్, మార్చి 26 ప్రభాతవార్త: త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులోనూ కాంగ్రెస్ జెండాను ఎగరవేసి సత్తా చాటుదామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్ పిలుపునిచ్చారు. మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో మక్తల్ పట్టణంలోని అన్ని వార్డులను వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అన్ని వార్డుల్లోనూ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి సహకారంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించుకుని పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అన్ని వార్డుల్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన సైనికుల వలె పనిచేసి మక్తల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసే దిశగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్టా సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫయాజ్, శ్రీనివాస్ నాయకులు వాకిటి భాస్కర్, గొల్లపల్లి నారాయణ, శంషుద్దీన్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, గోవర్ధన్, గుంతలి రవి, కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకంలో రేషన్ కార్డ్ నిబంధనను తొలగించాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్

తహశీల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేత

అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం పేరుతో నిరుద్యోగ యువకులను దగా చేస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆరోపించారు. ఈ సందర్భంగా కుతుబు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంకు దరఖాస్తు చేసుకోవాలి. అంటే రేషన్ కార్డు తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి నేటి వరకు రేషన్ కార్డులు జారీ చేయలేదని ఆరోపించారు. గత 11 సంవత్సరాలగా యువకులకు రేషన్ కార్డులో పేరు కూడా లేదని, ఇలాంటి తరుణంలో యువత ఎలా దరఖాస్తులు చేసుకుంటారని వారు ప్రశ్నించారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే చాలా తక్కువ మందికి దరఖాస్తు చేసుకునే అర్హత ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువకుల గురించి ప్రభుత్వం స్పష్టం వైఖరి కనబర్చాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తులు రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిబంధన తొలగించాలని బుధవారం ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి తహశీల్దార్ రవికుమార్ కు డిమాండ్లతో కొన్ని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిస్సార్ ఎర్రన్న వినోద్ శివకుమార్ పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి: మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి

మక్తల్, మార్చి 26 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గంలో రబీ సీజన్‌కు సంబంధించిన వరి పంట కోతలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో జూరాల, సంగంబండ, భూత్పూరు రిజర్వాయర్ల కింద గల మక్తల్, కృష్ణ, మాగనూరు, నర్వ, అమరచింత, ఆత్మకూరు మండలాల్లోని వేలాది ఎకరాల ఆయకట్టు భూములతో పాటు బోరు బావుల వద్ద పెద్ద ఎత్తున వరి పంటను రైతులు సాగు చేయడం జరిగిందన్నారు. ఈ సీజన్‌కు సంబంధించిన వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ధాన్యం కొనేవారు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతుల కు ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యం కొనుగోలుకు బోనస్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత వానకాలం సీజన్లో పంట కొనుగోలు చేసిన రైతులకు బోనస్ డబ్బులు అందజేయలేదని ఆయన అన్నారు. తక్షణమే బోనస్ నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో రైతుల తరపున పోరాడుతామన్నారు.

నేషనల్ నెట్‌బాల్ పోటీలకు జడ్చర్ల టిమ్రీస్ బాలుర విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు

జడ్చర్ల,మార్చి26, ప్రభాతవార్త: హర్యానాలో జరిగే మొదటి సబ్ జూనియర్ మిక్స్‌డ్ నెట్‌బాల్‌పోటీలకు జడ్చర్ల బాలుర 1 టిమ్రీస్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈపోటీలు మార్చి28నుండి ఏప్రిల్ 1 వరకు జరుగనున్నాయని ఈపోటీలకు మా విద్యార్థులు ఆరుగురు ఎంపికకావడం పట్ల ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు. వీరిలో 9వతరగతి చదువుతున్న యండి.ఖాజా, యండి.ఆరిఫ్, అజ్మత్, యండి.అఫ్సర్, 8వ తరగతి చదువుతున్న సాయికుమార్,వంశీ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలి పారు.విద్యార్థుల ఎంపిక కావడంపట్ల టిమ్రిస్ ప్రిన్సిపాల్ పారి జాతం,ఉపాధ్యాయులు,పీఈటీలు మహ్మద్ ఖాజాఖాన్, శివప్రసాద్, డిప్యూటి వార్డెన్ దస్తగిర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

నవోదయలో ప్రవేశ పరీక్ష ఫలితాల వెల్లడి

బిజినేపల్లి, మార్చి 26 ప్రభాతవార్త : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలో ఆరు,తొమ్మిదవ తరగతులలో ప్రవేశ పరీక్ష ఫలితాలను బుధవారం వెల్లడించారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై, ఎంపికైన విద్యార్థుల ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి. భాస్కర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 75 మంది విద్యార్థులు, 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 13 మంది విద్యార్థుల ఫలితాల వివరాలను నవోదయ వెబ్సైట్లో ఉంచినట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులకు వారి వ్యక్తిగత ఫోన్ నెంబర్లకు, చిరునామాకు వాట్సప్ మెసేజ్‌ల ద్వారా,పోస్టు ద్వారా సమాచారాన్ని అందించి ,సంబంధిత ఫారములను పంపుతున్నట్లు ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు నవోదయ విద్యాలయానికి ప్రత్యక్షంగా రావలసిన అవసరం లేదని ఎంపికైన వారందరికి వ్యక్తిగతంగా సమాచారము అందించి ధృవపత్రాలను సేకరిస్తామని, అన్ని వివరాలను ఎంపికైన వారందరికి తెలుపుతామని ఆయన తెలిపారు.

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సీఐ

మల్దకల్, మార్చి 26 ప్రభాతవార్త : ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం విష్ణు ఆలయాన్ని సిఐ సందర్శించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, పూజయ్య తదితరులు ఉన్నారు.

ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు

క్రీడాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

◆ విద్యార్థినుల ఆత్మరక్షణకు కరాటే ఒక ఆయుధం

◆ పిసిసి ఉపాధ్యక్షుడు, టిజిఎంఎఫ్‌సి చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి26 ప్రభాతవార్త: ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ సూచించారు. మహబూబ్ నగర్‌లోని భగీరథ కాలనీలోని మైనారిటీ బాలికల గురుకుల 1, 2, 3 స్కూల్ కాంప్లెక్స్ లో కింగ్ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న బాలికలకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహించారు. దీనిలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ క్రీడలను ప్రోత్సహించడానికి ఇటీవల గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సీఎంకప్ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు యువతకు కరాటేలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ మానసికంగా దృఢంగా మారుస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కరాటే, క్రీడల్లో కూడా పాల్గొనాలని ఆయన సూచించారు. కింగ్ షోటోకాన్ వ్యవస్థాపకుడు జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ, బెల్ట్ గ్రేడింగ్ గ్రాండ్ ఛాంపియన్‌లో మమతా ప్రథమ అఫ్సర్ బేగం, డి వయా, కె పర్ణిత మూడవ స్థానంలో నిలిచారని, మమతా, అఫ్సర్ బేగం, కీర్తన, సాధిక, పర్ణిత తెలుపు నుండి నీలం బెల్ట్‌కు పదోన్నతి పొందారని,18 మంది తెలుపు నుండి పసుపు బెల్ట్ పొందారని, 39 మంది తెలుపు నుండినారింజ బెల్ట్‌నుపొందారని అన్నారు.ఈ సందర్భంగా ఒబైదుల్లా కొత్వాల్ బాలికలకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎల్‌సి ఖవాజా బహావుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎండిసలీమ్,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధి చిన్న వీరయ్య, జాకీర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాల్గొన్నారు.మైనారిటీ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ లక్ష్మి, శ్రీదేవి, సురేఖ, పీఈటీలు ఫాతిమాబేగం, అనుష,చైతన్య,రాణి,బ్లాక్‌బెల్ట్ విద్యార్థులుమరియాబేగం,నిహాన్ ఫాతిమా ఉన్నారు.

స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయటమే లక్ష్యంగా యూజీసీ నూతన సంస్కరణలు

■ పాలమూరు యూనివర్సిటీ విసి ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్ యాదవ్

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 26 ప్రభాతవార్త: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నూతన నిబంధనల పేరుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నాయని పాలమూరు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీలోని లైబ్రరీ హాల్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లాకార్యవర్గం ఆధ్వర్యంలో "యుజిసి నూతన సంస్కరణలు రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి" అనే అంశంపై పిడిఎస్‌యు సదస్సు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మొగలి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వీసిసి ప్రొఫెసర్ జి ఎన్.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి, సామాజిక అవసరాలు, విద్యా లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వయూనివర్సిటీలు ఏర్పడ్డాయని, స్థానిక ప్రజల నుండి భూములు సేకరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఉన్నత విద్యను అభివృద్ధి చేస్తుంటే వీటిపై కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల వ్యవస్థ ద్వారా విసీలను నియమించాలనే ఆలోచన సరైంది కాదన్నారు.భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాష్ట్రాలసమాఖ్యగా భారతదేశంఉందని వాటి అవసరాలను, అస్తిత్వాన్ని గుర్తించక పోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కే. పవన్ కుమార్,పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ, పిడిఎస్‌యు యూనివర్సిటీ నాయకులు వెంకటేష్ మరాటి కావ్య, రేణుక, నరేందర్, రజిత తో మీరు పాటు వివిధ డిపార్ట్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

అయిజలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకుల నిరసన దీక్ష

అయిజ, మార్చి 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు దీక్ష కార్యక్రమానికి హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 2020 సంవత్సరంలో ఉండేదని దానినిఅధికారులు తరలించడంతో చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎక్కడలేనివిధంగా రిజిస్ట్రేషన్ ఆయ్యేవి ఇంత పెద్ద రెవిన్యూ మండలం కలిగిన ఐజ ప్రాంతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడా లేదనీ అలాంటి రిజిస్టర్ కార్యాలయాన్ని అధికారులు ఎందుకు తరలించారు అర్థం కావడం లేదని అన్నారు. గతంలో ఉన్నట్టుగా సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గద్వాల తర్వాత ఐజా ప్రాంతం చాలా పెద్దదని 60 నుంచి 70 గ్రామాలు ఐజ మండలానికి ఇస్తారని పలు మండలాలకుఐజ పట్టణం ఒక దిక్సూచి లా అందుబాటులో ఉంటుందని 2026 లో నియోజకవర్గ పునర్విభజనలో ఐజ ఖచ్చితంగా నియోజకవర్గం అవుతుందని గతంలో లాగా ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి స్థానిక ఎంపీ చొరవ చూపాలని లేని పక్షంలో ప్రజల తరపున భారతీయజనతా పార్టీపెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బలిగేర శివారెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు ,చెనుగొని పల్లి శ్రీను, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భీమ్ షేన్ రావు, పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, వడ్డేపల్లి నరసింహులు, వీరయ్య ఆచారి, రామకృష్ణ, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలకు మహర్దశ

-ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు భూమి పూజ - స్పింకర్ల అందజేసిన ఎమ్మెల్యే

వెల్దండ, మార్చి 26 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చెప్పిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలకు మహర్దశ చేకూరిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు పీసీబీ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్‌తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత ప్రభుత్వంలో పేదలకుఇచ్చిన హామీలను విస్మరించరాని గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క పేదవారికి ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు లేని పేద ప్రజలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశ్యంతోనే ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని తీసుకొని రూ.5లక్షలతో పక్కా ఇండ్లు ప్రభుత్వం నిర్మిస్తుందని,పేద ప్రజలు తలెత్తుకొనిఉండే విధంగా అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. **సబ్సిడీ స్పింక్లర్లు అందజేత:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నారని, రుణమాఫీ చేయడంతో పాటు రైతుబంధు నిధులను విడుదల చేస్తూ రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గ్రామానికి మొదటి విడతగా మంజూరైన 30 యూనిట్ల స్పింక్లర్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు.కార్యక్రమంలో హౌసింగ్ ఈడి సంగప్ప, డిఈ హరినాయక్, తహసిల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులుపర్వత్ రెడ్డి,మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, ఎర్ర శ్రీను ముదిరాజు,లక్ష్మయ్య, పుల్లయ్య, మల్లేష్, నారాయణ, ఆర్టికల్చర్ హెచ్ ఓ మహేశ్వరి, ఏవో శోభారాణి తదితరులు ఉన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ఖిల్లాఘణపురం, మార్చి 26 ప్రభాతవార్త : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం శాఖ పురం గ్రామానికి చెందిన అంతగానే కృష్ణయ్య వయ స్సు 42 అనే యువకుడు తన సొంత ఊరుశాఖాపురం నుండి మండల కేంద్రానికి వచ్చినివాసం ఉంటున్నాడు. అతనికి ఇద్దరు సంతానం బుధవారం సాయంత్రము 6 గంటల సమయంలో పంతగాని కృష్ణయ్య చనిపోయినట్లు శాఖాపురంలో ఉన్నతన చిన్నాయన ఉద్ధగిరి వెంకన్నకు సమాచారం అందించారు. మృతుడి మోకాళ్లపైగాయాలు ఉండడం శరీరం మొత్తం ఉబ్బిపోయి ఉండడంతో మృతుడి చిన్నాయనతో పాటు చుట్టు పక్కల వారు కృష్ణయ్య మృతిపై అనుమానాలు వ్యక్తంచేయడంతో మృతుడి చిన్నా యన వెంకన్నఫిర్యాదు మేరకు కేసునమోదు చేసు కొనిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్‌గౌడ్ తెలిపారు.

రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకుకు సహకరించండి

పానుగల్, మార్చి 26 ప్రభాతవార్త : మండలంలోని రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి విండో అభివృద్ధికి సహకరించాలని సింగిల్ విండో చైర్మన్ డిసిసిబి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన మహాజనసభ సమావేశానికి తన అధ్యక్షత వహించే మాట్లాడారు. సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిసిసిబి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందని అందులో భాగంగానే సింగిల్ విండో సొసైటీ ద్వారా స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలతో పాటు వ్యవసాయ యాంత్రిక రుణాలను అందిస్తున్నామన్నారు. మహిళా రైతుల పేరుపై 6 శాతం వడ్డీతో అన్ని రకాల వ్యవసాయ పనిముట్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గత 20 సంవత్సరాల నుంచి 11 కోట్లు ఉన్న మొండిబకాయి రుణాలను 60 లక్షలకు తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేస్తున్న రాజీవ్ యువ వికాసం రుణాలను డిసిసిబి బ్యాంకు ద్వారా 60 నుంచి 80 రాయితీతో రుణాలను మంజూరు చేస్తామన్నారు. అర్హులైన నిరుద్యోగులు ప్రతి ఒక్కరు రుణాలకు దరఖాస్తు చేసుకొని సభ్యులను చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ ఈ నెల చివరి నాటికి రైతు భరోసా అమలు చేస్తున్నారు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని అంతకుముందు డిసిసిబి అధ్యక్ష పదవిలో మొదటిసారి సమావేశానికి వచ్చిన విష్ణువర్ధన్ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగాలని విండో సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో వైస్ చైర్మన్ బాలయ్య డైరెక్టర్లు సాయిప్రసాద్ గౌడ్,బాలరాజు, నిరంజన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బీరయ్య ,సీఈఓ భాస్కర్ గౌడ్ ,సిబ్బంది మాధవరావు ,రాఘవేందర్‌రెడ్డి ,అమీర్, భరత్ ,వేణు గౌడ్, రైతులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు

■ పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

అయిజ, మార్చి 26 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు పరిధిలోని ఆయా పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాల్లోని ఉత్తనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షల కేంద్రాన్ని, పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రాలను బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. అనంతరం పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని, పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లుగకుండా విద్యా శాఖ అధికారులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహణ ఉండాలనీ ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను, సిబ్బంది నిర్వహిస్తున్న విదులనుపరిశీలించారు.అందులో భాగంగా సిబ్బందితో మాట్లాడుతూ వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.అన్నీ రకాల విధుల పట్ల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలనీ,గ్రామాలలో ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తుసమాచారం సేకరించాలని అన్నారు. ఫిర్యాదు దారులతో గౌరవం తో మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణం లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనీ, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సై శ్రీనివాస్‌కు సూచించారు. వారి వెంట డి.ఎస్పి శ్రీవై మోగిలయ్య, శాంతి నగర్ సీఐ టాటా బాబు, స్థానిక ఎస్సై పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

◆ క్రీడలు శారీరక మానసికంగా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

◆ క్రికెట్, షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ

బ్యాటింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి క్రైమ్, మార్చి 26 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం క్రీడ మైదానంలో మెడికల్ విద్యార్థులకు నిర్వహించిన వార్షిక క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని టాస్ వేసి క్రికెట్ క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహకులను ఎస్పీ అభినందించారు క్రీడలుఆడే స్ఫూర్తి చాలా గొప్పదని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఇలాంటి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దేహ దారుడ్యం మెరుగుపడుతుండటంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారనిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్, కిరణ్మయి, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి పూల మొక్క అందిస్తున్న క్రీడాకారులు

ఇసుక ఉంపులు సీజ్

చిన్న చింతకుంట, మార్చి 26 ప్రభాతవార్త : మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. మండలంలోని గోప్యనాయక్ తండశివారులో గల మన్నే వాగు నుంచి మంగళ వారం రాత్రి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు స్థానిక ఎస్సై రామ్‌లాల్ నాయక్ అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని తహసిల్దార్‌కు అప్పజెప్పారు. బుధవారం తహసిల్దార్ ఎల్లన్న తన బృందంతో గోప్యనాయక్ తండలోని 16 ట్రాక్టర్ల ఇసుక నిల్వను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ యజమానుల నుంచి 9600 జరిమాన వేసి పాలమూరు సాండ్ పేరిట డిడి తీసి అభివృద్ధి పనులకు ఇసుకను వినియోగిస్తామని తహసిల్దార్ తెలిపారు. అనుమతుల పేరిట అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామాలలో రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు ఎంత నిఘా పెట్టిన అక్రమ ఇసుకదారులు చాకచక్యంగా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. అభివృద్ధి పనులకు, ఇంటి నిర్మాణాలకు ఇసుకను తీసుకోవాలి తప్ప అక్రమంగా ఇసుకను తరలింపు వల్ల భూగర్భ జలాలు అడుగంటి సాగు, త్రాగు నీటికి ఇబ్బందులు తప్పవని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.తహసిల్దార్ వెంట ఆర్ఐలు తిరుపతయ్య, అమీర్, రికార్డు అసిస్టెంట్ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇసుక డంపులను సీజ్ చేస్తున్న తహసీల్దార్

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అరెస్ట్‌కు నిరసనగా రాస్తారోకో

అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త : రామోజీ ఫిలిం సిటీ లో పేదలకు ఇచ్చిన భూములను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, జాన్ వెస్లీ నీ అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి, బి వెంకటేష్, ఎస్ అజయ్, ఆర్ఎన్ రమేష్, ఎస్ రాజు మాట్లాడుతూ, పేదలకు రామోజీ ఫిలిం సిటీలో భూములు ఇచ్చిన ఇప్పటివరకు లబ్ధిదారులకు పంపిణీ చేయడం లేదని పేదల కోసం శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే పోలీసులు అక్రమంగా పేదలపై లాఠీచార్జ్ చేయడం అమానుష్యమని వారు అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వంపేదలకు భూములుఇస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు హామీలు అమలు చేయడం లేదని శాంతియుతంగా ధర్నా చేస్తున్న జాన్ వెస్లీపై పోలీసులు అమానుషంగాదాడి చేసి అరెస్టు చేయడం సిగ్గుచేటని వారు అన్నారు. సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పెబ్బేరు, మార్చి26 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్ వద్ద ఉన్న ఏబీడీ లిక్కర్ కంపెనీ వద్ద మహిళ అనుమానాస్పద మృతి చెందింది. పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం తిమ్మాపూర్‌గ్రామానికి చెందిన మద్దిలేటికి వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా మనెమ్మ (34)కు ఐదు సంవత్సరాల నుంచి వివాహేతర సంబంధం ఉండేది. ఈ క్రమంలో మంళవారం రాత్రి వారిద్దరు పెబ్బేరు మండలం రంగాపూర్ ఏబీడీ లిక్కర్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో కలుసుకున్నారు. అయితే మనెమ్మ మద్యం తాగి అతడి దగ్గరికి వచ్చింది.శారీరకంగా కలిసి ఉన్నసమయంలో ఎక్కిళ్లు పట్టి నురగలు కక్కుతూ మనెమ్మ సోయి లేకుండా పడిపోయింది. చనిపోయిందని గమనించిన ప్రియుడు మద్దిలేటి భయాందోళనకు గురై రాత్రి 12.30 గంటల ప్రాంతంలో పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చి లొంగిపోయాడు. పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని మనెమ్మ డెడ్‌బాడీని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డిలుక్లూస్ టీంతో ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం మనెమ్మ కుటుంబ సభ్యులను పెబ్బేరు పీఎస్‌కు పిలిపించి విచారణ చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతామని ఎస్సై హరి ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించాలి

కృష్ణ, మార్చి 26 ప్రభాతవార్త: తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ లేకపోవడంతో ప్రజలు వివిధ ధృవీకరణ పత్రాల కోసంతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్రిష్ణ మండల తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసిల్దారు బదిలీపై వెళ్లడంతో జిల్లా యంత్రాంగం డిప్యూటీ తాసిల్దార్ ఖాళీని భర్తీ చేయకపోవడంతో వివిధ ధృవపత్రాల జారిలో ప్రజల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇటీవలే రాజీవ్ యువ వికాస్ కొత్త పథకాన్ని ప్రారంభించడంతో ప్రజలు ఆదాయ, కుల వివిధ ధ్రువపత్రల కొరకు కార్యాలయానికి పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు.దీంతో మొత్తం పని భారం తహసిల్దార్ పైనే ఉందని అటు క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ధరణి రిజిస్ట్రేషన్ పనితోపాటు,వివిధ భూ సమస్యలు మొత్తం పని భారం తాసిల్దార్ పైనే ఉందని దీంతో వివిధ పత్రాల జారీలో జాప్యం జరుగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. వెంటనే డిప్యూటీ తాసిల్దార్‌ను నియమించి ప్రజలకు సకాలంలో వివిధ ధృవపత్రాలను జారీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఈద్గాలను సందర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే

కల్వకుర్తి, మార్చి26 ప్రభాతవార్త: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని పాత, కొత్త ఈద్గాల వద్ద పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు శానవాజ్ ఖాన్, ఎజాజ్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమాకాంత్ రెడ్డి, మసూద్, అధికారులు పురపాలక కమీషనర్ మహ్మద్ షేక్, తహసీల్దార్ ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుల తల్లితండ్రులకు ఆసరా..

కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదింటి ఆడపడుచుల తల్లి తండ్రులకు అండగా మేముఉన్నామని తరహాల

ఎకో పార్కులో ఆహ్లాదకరంగా ఉండేలా..

వివిధ రకాల మొక్కలను నాటాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎకో పార్కులో జిల్లా అటవీశాఖాధికారితో కలిసి పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 26 ప్రభాతవార్త: జిల్లాలోని ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్‌కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మరికుంటలో గల అటవీశాఖ పరిధిలోని ఎకో పార్కుని జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖాధికారి కేవీవి ఎస్. ప్రసాద్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పార్కులోని 700 మీటర్ల వాకింగ్ ట్రాక్ పై నడుస్తూ పరిశీలించారు. నిత్యం పార్కుకి ఎంతమంది వస్తున్నారు, చిన్నారులకి పెద్దలకి ఎంత టికెట్ తీసుకుంటున్నారు అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం పార్కు అభివృద్ధి సంబంధించి కలెక్టర్ అటవీశాఖాధికారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్‌కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని సూచించారు. నిత్యంపార్కుకి వచ్చే వాకర్స్‌కి ఇబ్బందులు కలగకుండా ట్రాక్‌ని పరిశుభ్రంగా నిర్వహించాలన్నారు. పార్కుకు వచ్చేవారికోసంఎంట్రెన్స్ వద్ద, ఇంకా పార్క్‌లోని పలు ముఖ్యమైన ప్రదేశాల్లో ఫోటోగ్రఫీకి అనుకూలంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. ఎకో పార్కులోని చిన్నపిల్లలు ఆడుకునే ప్రదేశంలో జంతువుల బొమ్మలు సహా ఇతర అదనపు ఆట సామాగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీశాఖ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మిడ్జిల్, మార్చి 26 ప్రభాతవార్త: వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. బుధవారం మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇరిగేషన్ మిషన్ భగీరథ వ్యవసాయ శాఖ విద్యుత్ శాఖ ఏపీఓ, ఏపీఎం వైద్య అధికారులుతదిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. త్రాగు నీటి సమస్య విద్యుత్తు పంటల పరిస్థితిపై కలెక్టర్ సమీక్షించి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మండలంలో వరిసాగు విస్తీర్ణం భూగర్భ జలాల పంటలు ఎండిపోయిన వివరాలు తెలుసుకోవాలని అధికారులకు చెప్పారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణ పనులువాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కార్యాలయంలో లోపల ఉన్న డబ్బాలను తొలగించి వారికి ప్రత్యామ్నయ ఏర్పాటు చేయాలని తాసిల్దార్‌ను ఆదేశించారు. సమావేశంలో తాసిల్దార్ యూపీ రాజు, ఎంపీడీవో గీతాంజలి, వ్యవసాయ శాఖ సిద్ధార్థ, వైద్య ఆరోగ్యశాఖ డా. శివకాంత్, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలు, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

మొదటి పేజీ తరువాయి భాగం..

తగిన సమాధానం ఇస్తారన్నారు. అంతకుముందు బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయ ముఖద్వారం వద్ద వారికి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి క్రేన్ ద్వారా గజమాలతో సత్కరించి బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సరిత, అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, సీనియర్ నాయకులు బలగెర నారాయణరెడ్డి, లక్ష్మికాంతారావు, ఎర్రవల్లి, ఇటిక్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, రుక్మానందరెడ్డి, నాయకులు జోగుల రవి, లక్ష్మినారాయణ రెడ్డి, అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యు.రాధా, గద్వాల నియోజకవర్గం నుండి ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

విద్యార్థుల హాజరు విధానాలను అధికారులు పరిగణించడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా పాన్లు తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్య సేవలు అందించాలన్నారు. ఓఆర్ఎస్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమతించవద్దని ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా చూడాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మధ్యాహ్న భోజనంనాణ్యతగా అందించాలని మెనూ ప్రకారంగా విద్యార్థులకు అందించాలని ఆకుకూరలు, గుడ్లు, పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అధికారులు అలసత్వంగా ఉంటే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు

మొదటి పేజీ తరువాయి భాగం..

అందని రైతులు కోకొల్లలుగా ఉన్నారన్నారు. వీటికి తోడు మళ్లీ వేసిన పంటలు సహితం ఇలా నీళ్లు కరెంటు సమస్యలతో ఎండిపోతుంటే రైతుల బాధలు చెప్పలేనివి కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 448 మంది అన్నదాతలు ప్రభుత్వ నిర్వాకం వల్ల బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు. ఇంత జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక, వ్యవసాయ, విద్యుత్‌శాఖల సమన్వయంతో పని చేస్తే గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపోయేది కాదని, అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగినా రైతుల మరణాలు ఉండేవి కాదన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు రేవంత్ కు, మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు. ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, మోనేష్, అంగడి బస్వరాజు, పటేల్ జనార్దన్ రెడ్డి, డి.శేఖర్ నాయుడు, ఎస్.రాము నాయుడు, శ్రీరాములు, బీచుపల్లి, కురువ పల్లయ్య, బాసు గోపాల్, వెంకటేష్ నాయుడు, రాయపురం వీరేష్, కృష్ణ రెడ్డి, నక్క రవి, కిషోర్, నరసింహులు, మద్దిలేటి, వీరేష్‌గౌడ్, ముని మోర్య, తిరుమల్లేష్, ప్రహ్లాద్, చిన్న, సామెల్, ఆంజనేయులు, చిన్న హనుమంతు, కృష్ణ, అనిల్, నాయుడు, నల్ల గట్టు రాముడు, కామేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చితేనే భవిష్యత్తు

● వాల్మీకి సంఘం నూతన కమిటీ మండల అధ్యక్షులు గుజ్జుల బక్కయ్య

లింగాల, మార్చి 26 ప్రభాతవార్త: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతేనే మంచి భవిష్యత్తు ఉంటుందని వాల్మీకి మహర్షి సంఘం నూతన మండలధ్యక్షులు గుజ్జుల బక్కయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలోని నెల్లి కొండపైన వాల్మీకి మహర్షి (బోయ) సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలన్నారు. ఎన్నికల్లో వాల్మీకుల సమస్యల పరిష్కారానికై ఇచ్చిన హామీలను పాలకులు విస్మరిస్తున్నారనివిమర్శించారు. కర్నాటక, తమిళనాడుతో పాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా వంటిరాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా వాల్మీకి బోయలు ఎస్టి, ఎన్టీలుగా ఉన్నారని కేవలం ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో మాత్రం బిసిఎ జాబితాలో ఉన్నారన్నారు. దాంతో వాల్మీకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన ఉద్యోగ, సంక్షేమ పథకాలను కోల్పోతున్నారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలని కోరుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసికేంద్రానికి పంపారనిగుర్తు చేశారు. వాల్మీకి సంఘ మండల కమిటీ అధ్యక్షులు గుజ్జుల బక్కయ్య, ఉపాధ్యక్షులుగా రాముడు, ప్రధాన కార్యదర్శి శంకర్, కార్య దర్శిగా మల్లేష్, కోశాధికారిగాచంద్రయ్య, ప్రధానకోశాధికారిగా కృష్ణ, ప్రధాన కార్యదర్శి శంకర్, స్వామి, సలహాదారులుగా శ్రీశైలం, శ్రీను, వెంకటేష్, మహేష్ మల్లేష్ రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వాల్మీకి మహర్షి కుల పెద్దలు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి (బోయ)మండల కమిటీ ఎన్నిక

బ్రహ్మోత్సవాలకు సకల వసతులు కల్పించాలి

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త: శ్రీరామనవమి సందర్భంగా అపర భద్రాద్రి శిర్స నగండ్ల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులకు సకల వసతులు కల్పించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చారకొండ మండలం శిర్స నగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశానికి ఆలయ చైర్మన్ రామశర్మ, ఆలయ ఈవో స్వర్ణం ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు రవాణా, వైద్య ఆరోగ్య తదితర అంశాలతో పాటు తాగునీరు, చలువ పందిళ్లు, టాయిలెట్స్ వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే నవరాత్రుల్లో కళ్యాణ మహోత్సవం, పెద్ద రథం, ముఖ్య ఘట్టాలో దేవాలయం దిగువ నుండి కొండపైకి ఆర్టీసీ వారి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులనుఆదేశించారు. నవరాత్రుల్లో ముఖ్యంగా సాగునీరు, తాగునీరు, విద్యుత్తు, ఆరోగ్యం, అగ్నిమాపక సిబ్బంది, అందుబాటులో ఉండి భక్తులకు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. దేవాలయం పక్కన చలువ పందిళ్లు, వెలుతురు, గాలికి వీలుగా ఉండే విధంగా నిర్మించాలన్నారు. ఉత్సవాల్లో అల్లర్లు, తొక్కిసలాటలు జరగకుండా పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్సవాల వరకు స్థానిక అచ్చంపేట

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఎమ్మెల్యే ఆరోగ్యం మెరుగుపడి నవరాత్రుల్లో పాల్గొంటారని, సమస్యలు వచ్చిన తక్షణమే అధికారులు పరిష్కరించాలని అన్నారు. శక్తి వంచన లేకుండా దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో ఇస్సాక్‌హుస్సేన్, ఎంపిఓవెంకటేష్, మండల మెడికల్ ఆఫీసర్ డా.మంజు భార్గవి, డీఎస్పీ వెంకటేశ్వర్లు ,సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శంషుద్దీన్, మిషన్ భగీరథ ఏఈ రితీష్ కుమార్, ఆర్టీసీ డిఎం సుభాషిని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండే వెంకటయ్య, ఎన్ఎస్‌యిఐ మండల అధ్యక్షుడు శివ, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ నకినమోని వెంకయ్యయాదవ్ పాల్గొన్నారు.

పార్టీ అధిష్టానం గద్వాల నియోజకవర్గం పై దృష్టి పెట్టాలి

◆ కాంగ్రెస్ పార్టీ న్యాయం చేయకపోతే మా దారి మేము చూసుకుంటాం ◆ మాజీ జడ్పీ చైర్మన్ సరిత సంచలన వ్యాఖ్యలు

ఇటిక్యాల, మార్చి 26 ప్రభాతవార్త: గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాల తరబడి అలాగే ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి పనులు కాక న్యాయం జరగడం లేదని ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకువెళ్లాలని మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని సాగర్ ఫంక్షన్ హాల్లో జై బాపు, జై భీమ్, జై సంవి దాన్ అనే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాల తరబడి పని చేసిన వారు ఉన్నారని అలాగే పార్టీలను వదిలి తన వెంట నడిచి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేశారని దురదృష్టం కొద్ది తాను ఓడిపోయానని అదే అవకాశంగా తీసుకొని ఇతర పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోకి ఎమ్మెల్యే పార్టీ మారారని ఆ సమయంలో తనకు పార్టీ అధిష్టానం సమన్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని 15 నెలలు అవుతున్న తనకు తమ వెంట ఉన్న వర్గానికి పార్టీ అధిష్టానం నుండి న్యాయం జరగడం లేదని అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా తమ పనులు కావడం లేదని కార్యకర్తల కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మా మాట చెల్లుబాటు కావడం లేదని మేము కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్టా లేనట్టా అని వేదికపై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమం పార్టీ పక్షాన ప్రజల్లోకి తీసుకు వెళ్తామని భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంపల్లే తాను ఈ స్థాయికి వచ్చానని అయితే గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం పని

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య

చేశారని అలాంటి వారికి న్యాయం జరగడం లేదని పార్టీ పక్షాన సంక్షేమ పథకాలను ప్రజలకు ఏ విధంగా తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తనకే నమ్మకం లేకుండా పోతుందని ఈ విషయాన్ని ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ముందుకు వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు, ఏఐసీసీ అధ్యక్షులు దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం జరిగే విధంగా చూడాలని పార్టీ అధిష్టానం దృష్టి సారించకపోతే మా దారి మేము చూసుకునే పరిస్థితి వస్తుందని నేతల ముందు మాజీ జెడ్పి చైర్మన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు సభ ప్రారంభానికి ముందు కూడా గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీలో ఉన్న తమకు ఎలాంటి పనులు కావడంలేదని ఇతర పార్టీ నుండి ఎమ్మెల్యేగాగెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికే అధికారులు మాట వింటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై15రోజుల్లోగా సమస్యపరిష్కారానికి పార్టీ నిర్ణయం తీసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ వారికి హామీ ఇచ్చారు..

యాసంగి పంటనష్టం ఎకరాకు రూ.50వేలు చెల్లించాలి

■ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, మార్చి26, ప్రభాతవార్త: యాసంగిలో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రు.50వేల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఓవైపు రైతు బంధు అందక, రుణమాఫీ కాక దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతుల గోస సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడంలేదని విమర్శించారు. బుధవారంభూత్పూర్ మున్సిపాలిటిలోని అమిస్తాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త ఊరడి పెంటన్న ఇంట్లో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన అనంతరం ఆల మీడియాతో మాట్లాడుతూ యాసంగిలో చాలిచాలని నీటి వనరులతో అష్టకష్టాలు పడి అన్నదాత యాసంగిలో సాగు చేయగా ఇటీవల కురిసిన అకాల వర్షాలు, భారీ వడగండ్లవానకు చేతికొచ్చిన పంట నేలపాలైందని మాజీఎమ్మెల్యే ఆలఆవేదన వ్యక్తం చేశారు. కల్లబోల్లి మాటలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ రెండు లక్షల రుణమాఫీ జరిగిందని పేర్కొనడం సిగ్గుచేటని, వినడానికే హాస్యాస్పదంగా ఉందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పంటనష్టాన్ని అంచనా వేసినష్టపోయిన రైతుల వివరాల్ని సేకరించి ప్రభుత్వానికి తక్షణం నివేదిక పంపాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యేఆల వెంటబీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు కదిరే అశోక్‌రెడ్డి, జిల్లా మత్స్యకార సంఘంమాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణతో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, టిమురళిధర్‌గౌడ్, మూషబాలస్వామి, సత్తూర్‌అశోక్‌గౌడ్, మూష సాయిలు, ఆకులవెంకటయ్య, వెంకటేష్, రామకృష్ణ, ఆగిరి సత్యం పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, మార్చి 23 ప్రభాతవార్త: ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అల్లాహ్ పేరును స్మరిస్తూ 30 రోజుల పాటు చిన్న పెద్ద అని తేడా లేకుండా ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ దైవచింతలలో నిమగ్నమవుతారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని అబుబకర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వం తరుపున తహసీల్దార్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ముస్లిం నాయకులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో ముస్లిం, హిందు సోదరుల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి ఆ తర్వాత ఫలహారాలను అందజేసి ముస్లిం సోదరులతో దీక్షను విరమింపచేశారు. అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. కఠినమైన ఉపవాస దీక్షల ద్వారా ఆరోగ్యంతోపాటు క్రమశిక్షణ ఏర్పడుతుందన్నారు. సర్వమత సారం ఒకటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గణిత పరీక్ష

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం గణితం పరీక్ష నిర్వహించగా ప్రశాంతంగా ముగిసిందని, ఇక జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మొత్తం 10,560 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 10,535 మంది విద్యార్థులు హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు నేటి గణిత పరీక్షలకు గైర్హాజరైనట్టు డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షను ప్రతీ రోజు నిర్వహించే విధంగానే ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం నిర్వహించారు. 12.30 గంటల వరకు నిర్వహించగా మొత్తం 99.76శాతం మంది పరీక్షలకుహాజరైనట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్షల నిర్వహణనుడీఈఓ రమేష్ కుమార్ పరిశీలించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోఎలికి అనుమతించాలని సూచించారు. విద్యార్థుల కోసం ఏర్పాట్లను డీఈఓ పరిశీలించారు. సూచిరాతలకు ఆస్కారం లేకుండా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వెల్దండ మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రంలో 210 మంది విద్యార్థులకు 100 హాజరయ్యారు. వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 144 మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి నేటి గణిత సబ్జెక్ట్ పరీక్షకు గైర్హాజర్ అయినట్లు డిఈఓ తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలు ఉన్నందున ఇతరులను ఎవరిని అనుమతించొద్దని పోలీస్ సిబ్బందికి సూచించారు. అంతకు ముందు ఉదయం 8గంటలకు వెల్దండపోలీస్ స్టేషన్లో సెట్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల అధికారులతో సమావేశం నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు, పదవ తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులకు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. మిగిలిన 3పేపర్ల పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని సూచనలు జారీ చేశారు. అనంతరం డిఇఓ వెల్దండ పోలీస్ స్టేషన్ నుండి సెట్ 1 గణిత సబ్జెక్ట్ ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను డిఇఓ పరిశీలించారు. ఆయాపరీక్ష కేంద్రాలు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటు అధికారులుభాజేశ్వర్, శ్రవణ్‌కుమార్, రవీందర్, రవికిరణ్ పాల్గొన్నారు.

ఉత్సవాల ఏర్పాటుకు భూమి పూజ చేసిన దేవాలయ కమిటీ సభ్యులు

**కల్వకుర్తి, మార్చి 26 ప్రభా